Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేల్చుదాం..

సంపుటి :1 | సంచిక: 122 | హైదరాబాద్ | ఆదివారం | 14 -01 - 2024 | పేజీలు: 8 | రూ.4/-




## ఐదు గ్యారెంటీలకు లబ్ధిదారుల ఎంపిక వేగం

అర్హుల గుర్తింపు ఐటి, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెర్స్ కు అప్పగింత


ఎంపికైన జాబితా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శన

గ్రామ కార్యదర్శులు వడపోతలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

అర్హత కలిగిన ప్రతి పేదవాడినికి పథకాలు సకాలంలో చేరాలి

వందరోజుల్లో ఖచ్చితంగా గ్యారెంటీలు అమలు చేయాలి

మండల, జిల్లాల అధికారులకు రాష్ట్ర స్థాయి అధికారుల ఆదేశాలు




2లో

## చంద్రబాబును కలిసిన వైఎస్ షర్మిల

### - కుమారుడి పెళ్లికి ఆహ్వానం



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును కాంగ్రెస్ నేత, జగన్ సోదరి వైఎస్ షర్మిల కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నాయుడు ఇంటికి శనివారం వెళ్లి తన కుమారుడు

వివరాలు 2లో

## రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** రాష్ట్ర ప్రజలకు బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్ రావు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల జీవితాల్లో సంక్రాంతి పండుగ సుఖ సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు.

## కులగణనకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు

### - ఓబిసి సంఘాల ప్రతినిధులతో రాహుల్ గాంధీ

### - రాహుల్ న్యాయయాత్రకు అండగా నిలుస్తాం : ఓబిసి నేతలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జాతి జనగణలో బిసిల కులగణన చేర్చి దేశవ్యాప్తంగా బిసి కులాల లెక్కలు తీస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హామినిచ్చారు. ఓబిసి కులగణనే బిసిల అన్ని సమస్యలకు పరిష్కారమని, బిసి జనాభా దామాషా కనుగుణంగా బిసిల వాటా దక్కడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని రాహుల్ అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న 29 రాష్ట్రాలకు చెందిన ఓబిసి సంఘాల ప్రతినిధులు శనివారం జాతీయ బిసి కమిషన్ మాజీ చైర్మన్ అఖిలభారత బిసి ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జస్టిస్ ఈశ్వరయ్య నేతృత్వంలో న్యూఢిల్లీలోని జనపదలో రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు.దేశవ్యాప్తంగా ఓబిసిలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై రాహుల్ గాంధీ ఓబిసి ప్రతినిధులతో సుమారు గంటసేపు చర్చించారు. అన్ని రాష్ట్రాలకు చెందిన ఓబిసి ప్రతినిధులు ఈ సందర్భంగా తమ సమస్యలపై మాట్లాడగా రాహుల్ గాంధీ ఆసక్తిగా ఆలకించినట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ముందుగా రాహుల్ గాంధీతో జస్టిస్ ఈశ్వరయ్య బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ లు కలిసి మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా ఓబిసి కులగణన నిర్వహించకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిసిలను నిర్లక్ష్యం చేసిందని, బిసి రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం పెంచకుండా కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకుండా, బిసిలపై క్రిమిలేయరు విధిస్తూ అన్యాయం చేసిందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇటీవల నాగపూర్ లో జరిగిన పార్టీ ఆవిర్భావ సభలో తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా ఓబిసి కులగణనను నిర్వహించి ఓబిసిలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటాను కల్పిస్తామని ప్రకటించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటకల్పించడంపై కాంగ్రెస్ పార్టీ సానుకూలంగా ఉండడంతో కాంగ్రెస్ పార్టీకి బిసిలు అండగా నిలబడాల్సిన సామాజిక నైతిక బాధ్యత బిసిలపై ఉందని వారన్నారు రాహుల్ గాంధీ చేపట్టబోయే భారత్ జూడో న్యాయ యాత్ర కు బిసిలందరూ మద్దతుగా నిలబడతామని అదే సమయంలో ఇండియా కూటమికి కూడా తాము అన్ని విధాల మద్దతు గా ఉంటామని రాహుల్ గాంధీకి తెలిపారు. ఓబిసిలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాహుల్ గాంధీ ప్రత్యేక చొరవ తీసుకుని మండల్ కమిషన్ సిఫార్సులను పూర్తిగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీని కోరినట్లు జాజుల తెలిపారు. రాహుల్ గాంధీని కలిసిన వారిలో మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ చంద్రశేఖర్, బెల్లయినాయక్, గొమాస శ్రీనివాస్, డాక్టర్ రవి, జనగాం రవీందర్ గౌడ్, 29 రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.



2లో

## జనగణనలో బిసి కులగణన చేపట్టాలి : బిసి సంఘాల డిమాండ్

## అవి 'వదంతులే'

### తన కుమారునికి ఉప ముఖ్యమంత్రి పదవి ఊహాగానాల ఖండన: ఆరోగ్యంగానే ఉన్నా : ఎంకె స్టాలిన్

**తెలంగాణ వీణ/చెన్నై :** తమిళనాడు ఉప ముఖ్యమంత్రిగా తన కుమారుడు ఉదయనిధిని నియమించనున్నానని సాగు తున్న ఊహాగానాలను 'వదంతులు'గా ముఖ్యమంత్రి, డిఎంకె అధ్యక్షుడు ఎంకె స్టాలిన్ శనివారం కొట్టివేశారు. తాను ఆరోగ్యంగానే ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 21న సేలం లో జరగనున్న డిఎంకె యువజన విభాగం మహాసభను వ్యతిరేకిస్తున్న వ్యక్తులు అటువంటి వదంతులను వ్యాప్తి చేస్తున్నారని స్టాలిన్ ఆరోపించారు.సేలం మహాసభ కోసం రాష్ట్రవ్యాప్తంగా యువత సిద్ధం అవుతుండగా వదంతుల వ్యాప్తిలో నిమగ్నమైన వారు 'నా ఆరోగ్యం గురించి తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారు' అని స్టాలిన్ సంక్రాంతి శుభాకాంక్షల సందేశంలో పేర్కొన్నారు.'నేను ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్నాను. పని చేస్తూనే ఉన్నాను' అని 70 ఏళ్ల స్టాలిన్ చెప్పారు. 'ఈ సంగతి అసత్యంగా తేల్చిన తరువాత ఉప ముఖ్యమంత్రి (ఉదయనిధికి) ఇవ్వబోతున్నట్లుగా సంచలనం సృష్టించే ఉద్దేశంతో వదంతులు వ్యాప్తి చేస్తున్నారు' అని ఆయన తెలిపారు. ఉదయనిధి స్వయంగా దీనిపై స్పందించినట్లు, మంత్రులు అందరూ సిఎంకు సాయం చేస్తున్నారని చెప్పి ఈ సమస్యకు ముగింపు పలికినట్లు స్టాలిన్ వివరించారు.



# ఐదు గ్యారెంటీలకు లబ్ధిదారుల ఎంపిక వేగం

**- అర్హుల గుర్తింపు ఐటి, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెర్స్ కు అప్పగింత - ఎంపికైన జాబితా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శన - గ్రామ కార్యదర్శులు వడపోతలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు - అర్హత కలిగిన ప్రతి పేదవాడినికి పథకాలు సకాలంలో చేరాలి - వందరోజుల్లో ఖచ్చితంగా గ్యారెంటీలు అమలు చేయాలి - మండల, జిల్లాల అధికారులకు రాష్ట్ర స్థాయి అధికారుల ఆదేశాలు**

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేసేందుకు యాక్షన్ ప్లాన్ వేగవంతంగా చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అత్యధిక పార్లమెంటు సీట్లు గెలిచేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చి ఆరు గ్యారెంటీలను దశల వారీగా 100 రోజుల్లో అమలు చేసేందుకు ఆయా శాఖలకు చెందిన ఉన్నతాధికారులతో సంబంధిత శాఖ మంత్రులు సమావేశం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ బీమా కింద వైద్య పరిమితి రూ.10 లక్షలకు పెంచడంతో రాష్ట్ర ప్రజల నుంచి రేవంత్‌రెడ్డి సర్కార్ ప్రశంసలు అందుకుంటుంది. మిగతా వాటిని అమలు చేస్తే లోక్‌సభ ఎన్నికలతో పాటు, స్థానిక సంస్థలో కూడా హస్తం హవా కొనసాగించవచ్చనే అభిప్రాయంతో ప్రభుత్వ పెద్దలు వ్యూహారచన చేస్తున్నారు. అందుకోసం డిసెంబర్ 28 నుంచి




జనవరి 6 తేదీ వరకు ప్రజాపాలన పేరుతో అర్హులైన వారి నుంచి అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు.వీటిలో ఐదు గ్యారంటీల కోసం 1,05,91,636 దరఖాస్తులు రాగా భూసమస్యలు, రేషన్‌కార్డులకు సంబంధించినవి 19,92,747 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులకు సంబంధించిన వివరాలను 30వేల మంది సిబ్బంది డేటా ఎంట్రీ వేగం నిర్వహిస్తోంది. డేటా పూర్తి కాగానే పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఈ పథకాల కోసం లబ్ధిదారుల ఎంపికకు లేటెస్ట్ సాఫ్ట్ వేర్ ఉపయోగించబోతున్నట్టు కాంగ్రెస్ పార్టీ శనివారం అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించింది. వచ్చిన అప్లికేషన్లను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ పరిశీలిస్తాయని పార్టీ పేర్కొంది. రెండు రోజుల క్రితం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ ఉప సంఘం భేటీలో మంత్రులు అధికారులను అభయహస్తం దరఖాస్తుల్లో ఎలాంటి పొరపాట్లు జరగవద్దని, క్షుణంగా దరఖాస్తులు పరిశీలించి అర్హులను గుర్తించి, వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ప్రభుత్వం సూచించిన సమయానికి చేరవేయాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించినట్లు తెలిసింది. అదే విధంగా అక్రమంగా ప్రభుత్వం పథకాలు లబ్దిపొందుతున్నవారి పట్ల కూడా కన్నేసి, తాము సూచించినప్పుడు వాటిని తొలిగించేందుకు తగిన వివరాలు సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నట్లు సమాచారం.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సాఫ్ట్ వేర్‌ను ఉపయోగించబోతున్నట్లు ఉద్యోగులు విధుల నిర్వహణలో జాగ్రత్తగా పనిచేయాలని ఆదేశిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాల విషయంలో పక్షపాత ధోరణి కనిపించిందనే విమర్శలున్నాయని అలాంటి వాటికి తావు లేకుండా చూడాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన పూర్తియిన తరువాత లబ్ధిదారుల వివరాలతో కూడిన జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలనే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పంచాయతీ సెక్రటర్లు జాబితా ఎంపికల్లో పారదర్శకత పాటించేలా మండల, జిల్లా స్థాయి అధికారులంతా చూడాలని రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు ఆదేశించినట్లు సమాచారం . ఇప్పటికే కొంతమంది దళారులు అభయహస్తంలో దరఖాస్తు చేసినవి%కా% వచ్చే విధంగా చేస్తామని మాయమాటలు చెబుతూ వసూళ్ల దందాకు పాల్పడుతున్నారని వారిపట్ల జాగ్రత్త వహించాలని హెచ్చరించినట్లు కిందిస్థాయి సిబ్బంది వెల్లడించారు.

# చంద్రబాబును కలిసిన వైఎస్ షర్మిల

(మొదటి పేజీ తరువాయి)

రాజారెడ్డి వివాహ పత్రిక ఇచ్చి చంద్రబాబును ఆహ్వానించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలవడం సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడం కోసమేనని, రాజకీయ కోణంలో చూడొద్దని, రాజకీయ కోణంలో చూడొద్దని వైఎస్ షర్మిల కోరారు. తన పెళ్లికి కూడా కుటుంబ సమేతంగా వచ్చి తమ జంటను దీవించారని, అలాగే తన కుమారుడి పెళ్లికి కుటుంబ సమేతంగా వచ్చి ఆ జంటను దీవించాలని కోరినట్లు తెలిపారు. అంతే కాదు క్రిస్మస్ పండుగకు కూడా చంద్రబాబుకు, నారా లోకేశ్ కు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపాను.ఇందుకు ప్రతిగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ లోకేశ్ ట్వీట్ చేశారన్నారు. రాజకీయం అనేది మా జీవితం కాదు, అది మా వృత్తి అని కాంగ్రెస్ నేత షర్మిల అన్నారు. ప్రజల పోరాటంలో భాగంగా విమర్శలు చేసుకోవటం సహజమని షర్మిల వ్యాఖ్యానించారు. రాజకీయాల్లో వ్యక్తిగతంగా కక్షలు ఉండకూడదని, దాని వల్ల ఎలాంటి లావాదేవీలు ఉండవని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఏ బాధ్యతను అప్పగించినా శిరసా వహిస్తానని అన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడమే వైఎస్. రాజశేఖర్ రెడ్డి లక్ష్యంగా ఉండేదని, ఆ లక్ష్యాన్ని కొనసాగించేందుకు తనవంతు కృషి చేస్తానని షర్మిల వెల్లడించారు. కాగా షర్మిల తన కుమారుడి పెళ్లి ఆహ్వానానికి ఆమె పలువురు రాజకీయ , ప్రముఖులను కలిసి వివాహ పత్రిక అందజేస్తున్నారు. ఇది వరకే సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి వివాహ ఆహ్వాన పత్రిక ఇచ్చారు. కాగా ఆమె కుమారుడు రాజా రెడ్డి, అట్లూరి ప్రియల నిశ్చితార్థం జనవరి 18న , వివాహం ఫిబ్రవరి 17వ తేదీన జరుగనుంది.

# జనగణనలో బిసి కులగణన చేపట్టాలి : బిసి సంఘాల డిమాండ్

**- ఢిల్లీలో ఆంధ్ర భవన్ వద్ద భారీ ర్యాలీ**

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** జనగణనలో బిసి కులగణన చేపట్టాలని పార్లమెంటు సమావేశాల్లో ప్రతిపక్షాలు ఒక్కటై కేంద్రంపై ఒత్తిడి పెంచాలని రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేసారు. గురువారం ఢిల్లీలో ఆంధ్ర భవన్ వద్ద బిసి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో బిసి కులగణన చేప్పట్టాలని నినాదాలు చేసారు. ఈ ర్యాలీకి జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ , డా. మరేష్, మహేందర్ తదితరులు సమన్వయం చేసారు.ఈ ర్యాలీలో బిసి నాయకులు కర్రీ వేణుమాధవ్, నీలా వెంకటేష్, అనంతయ్య, భూ అంగిరేకుల వరప్రసాద్, పేసాగర్, వేముల రామకృష్ణ, పృథ్వీ గౌడ్, డా. పద్మలత, కృష్ణ మూర్తి, ఉదయ్ నేత, రవీందర్, శివ, కిరణ్ భాషయ్య , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ జనగణనలో కులగణన చేపట్టడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచేలా అన్ని రాజకీయ ప్రతిపక్ష పార్టీలు పార్లమెంటు సమావేశంలో ఐకతతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని పిలుపునిచ్చారు. ఆర్డినెన్స్ ప్యాక్టరీ, రైల్వే, ఎల్ఐసి, బిహెచ్ఈఎల్, బిడిఎల్, బ్యాంకింగ్, రక్షణ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదని అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెంచాలని కోరారు. పై రెండు ప్రధాన డిమాండ్ల సాధనకై పార్లమెంటులో ఉన్న 34 రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచడానికి పార్లమెంటులో విస్తృతంగా చర్చించాలని, ప్రభుత్వం దిగిరాకపోతే పార్లమెంటు సమావేశాలు బహిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం కల్పించిన సదుపాయాల కోసం కుల గణన అవసరమని, కుల గణనతో ఒక్కొక్క కులం జనాభాతో పాటు సాంఘీక, ఆర్థిక, రాజకీయ వివరాలు సేకరించి వారి కులాలకు జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించవచ్చని అన్నారు. జనాభా ప్రకారం కులాల కార్పొరేషన్లకు, పెడరేషన్లకు బడ్జెట్ కేటాయించి వారి ఆర్థికాభివృద్ధికి చర్యలు తీసుకొనే అవకాశం ఉంటుందన్నారు. బిసి కులాల మధ్య ఉన్న వ్యత్యాసాలను తొలగించడానికి గ్రూపులుగా వర్గీకరించడానికి కులాల వారి జనాభా లెక్కలు ఉపయోగపడుతాయన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (డి6) ప్రకారం పంచాయత్ సంస్థలలో ఆర్టికల్ 243-.6 ప్రకారం మున్సిపల్ ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించారని, వీటిని అమలు చేయాలంటే ఏగ్రామంలో – ఏ వార్డులో – ఏ మండలంలో – ఏ జిల్లాలో – ఏ మున్సిపాలిటీలో – ఏ మున్సిపల్ కార్పొరేషన్‌లో బిసి జనాభా ఎక్కువ ఉంటే ఆస్థానాలు బిసిలకు



కేటాయించే అవకాశం ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం జన గణనలో కులగణన చేపట్టడానికి అంగీకరించకుండా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంద ఆరోపించారు. బిజెపి పార్టీలో ఉన్న బిసి నాయకులంధరూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరారు. జనగణన పట్టికలో 34 కాలమ్స్ పెట్టడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యతిరేకించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. బిసి కులాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిన చారిత్రక సమయం ఆసన్నమైందన్నారు.

# పొన్నంకు బిసి మంత్రిత్వ శాఖ కేటాయింపుపై బిసి సంఘాల హర్షం

**- మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన జాజుల**

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో బిసి సంక్షేమ శాఖను హుస్నాబాద్ శాసనసభ్యులు, మంత్రి పొన్నం ప్రభాకర్ కు కేటాయించడాన్ని బిసి సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. బిసి సంక్షేమం పట్ల పొన్నం ప్రభాకర్ కు ఉన్న చిత్తశుద్ధిని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా కొనియాడారు. పొన్నం ప్రభాకర్ గతంలో బిసిల కోసం చేసిన సేవలకు గుర్తింపుగా బిసి మంత్రిత్వశాఖ ఆయనకు ధక్కి0దని జాజుల అన్నారు. కొత్త ప్రభుత్వంలో బిసి సంక్షేమ శాఖను నిర్వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌ను జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో వివిధ బిసి సంఘాలు, కుల సంఘాల నేతలు ఆదివారం బేగంపేటలోని పొన్నం నివాసంలో మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని శాలువాగప్పి, పూల భోకె తో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే బిసి విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర పొన్నం ప్రభాకర్‌కు ఉందని, గతంలో ఆయన పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన సందర్భంలో జాతీయస్థాయిలో బిసి డిమాండ్ల సాధన కోసం అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌ని పొన్నం నేతృత్వంలో అనేకసార్లు కలువడం జరిగిందని జాజుల గుర్తు చేశారు. గల్లి నుంచి ఢిల్లీ వరకు జరిగినటువంటి వివిధ బిసి ఉద్యమాలు, పోరాటాల్లో పొన్నం



ప్రభాకర్ ప్రత్యక్షంగా పాల్గొని మద్దతు తెలిపారన్నారు. నికార్సయిన నిజాయితీగల వ్యక్తి కి బిసి సంక్షేమ శాఖ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పజెప్పడం చాలా శుభ పరిణామమన్నారు. పొన్నం ప్రభాకర్ నియామకం పట్ల బిసిలలోని 136 కులాలు హర్షం వ్యక్తం చేశాయని ఆయన తెలిపారు. బిసిల సర్వతోముఖాభివృద్ధికి పొన్నం ప్రభాకర్ పాటుపడతారనే విశ్వాసం బిసిలలో ఉందని ఆయన అన్నారు. మంత్రిని కలిసిన వారిలో బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారపు గణేష్ చారి, కో చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, విద్యార్థి సంఘం కేంద్ర అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్. నాయకులు ఎస్ దుర్గ గౌడ్, జాజుల లింగం, వరికుప్పల మధు, గూడూరు భాస్కర్, దేవిక, శ్యామల, నాగరాజు, పాలకూరి కిరణ్ తదితరులు ఉన్నారు.

## వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో అగ్నిప్రమాదం



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** విశాఖ ఉక్కు కర్మాగారం లో శనివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో3 నార్త్ సైడ్ స్లాగ్ పిట్ సమీపంలో చిన్న అగ్ని ప్రమాదం జరిగింది. సిఐఎస్‌ఎఫ్ ఫైర్ వింగ్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పారు. విశాఖ ఉక్కు కర్మాగారానికి గాని, యంత్రాలు, ఉత్పత్తికి గానీ నష్టం కలగలేదని స్టీల్ ప్లాంట్ కార్పొరేట్ కమ్యూనికేషన్ విభాగం తెలిపింది. ఉత్పత్తి యధావిధిగా కొనసాగుతోందని , ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని పేర్కొంది.

## 'తెలంగాణ తెలుగు మాస పత్రిక' ప్రధాన సంపాదకులుగా సుబ్రమణ్య శాస్త్రి



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే 'తెలంగాణ తెలుగు మాస పత్రిక'కు ప్రధాన సంపాదకులుగా కె. సుబ్రమణ్య శాస్త్రిని ప్రభుత్వం నియమించింది. శనివారం సమాచార, పౌరసంబంధాల శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి ఉత్తర్వులో పేర్కొన్నారు. ఆయన నియమాకం నేటి నుంచి అమలుల్లోకి వస్తుందని వెల్లడించారు.

## సంక్రాంతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

**- పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎంపి బండి సంజయ్**



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ, విదేశాల్లోని హిందూ బంధువులందరికీ బిజెపి నేత, ఎంపి బండి సంజయ్ కుమార్ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగ భోగ భాగ్యాలను అందించాలని, సంక్రాంతి ప్రజల జీవితాల్లో కొత్త కాంతిని నింపాలని, కనుమ పండుగ కన్నుల పండుగై మీ ఇంటిలో సుఖసంతోషాలు, ఆనందాను రాగాలు పంచాలని ఆ అమ్మ వారిని వేడుకుంటున్నానన్నారు. అంతేకాకుండా హిందువుల ఆత్మ గౌరవ ప్రతీక, భారతీయుల 5 శతాబ్దాల నిరీక్షణ అయోధ్య రామ మందిర ప్రతిష్ఠాపన అని.. ఈనెల 22న భవ్యమైన దివ్యమైన అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమం జరగబోతున్న శుభ సందర్భాన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఈనెల 22న ప్రతి ఒక్కరూ మీ దగ్గరలోని ఆలయానికి వెళ్ళి భగవంతుని దర్శించుకుని, సాయంత్రం ప్రతి ఇంటా ఐదు దీపాలు వెలిగించి, వెలుగులు నింపాలని కోరారు.

## బకెట్‌లో పడి చిన్నారి మృతి


**తెలంగాణ వీణ/కొత్తూరు :** నీటి బకెట్‌లో పడి చిన్నారి మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా, కొత్తూరు మున్సిపల్ కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. బీహార్‌కు చెందిన ధర్మేందర్ చోబె జీవనోపాధి కోసం కొత్తూరు వలస వచ్చి వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్నాడు. అతనికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె (16 నెలలు) ఆడుకుంటూ వెళ్లి నీటి బక్కెట్‌లో పడి మృత్యువాత పడింది. తమ కుమార్తె ఎంతకూ కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన తల్లిదండ్రులు బయటకు వచ్చి చూడగా చిన్నారి విగతజీవిగా పడి ఉండడాన్ని చూసి బోరున విలపించారు. చిన్నారి మృతితో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి.



# ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవకు దక్కిన ఫలితం అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.59.65 లక్షలు మంజూరు

**- అంగరంగ వైభవంగా మినీ మేడారం జాతరకు రంగం సిద్ధం**

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** మంత్రి కొండా సురేఖతో కలిసి ముఖ్యమంత్రికి జాతర విశిష్టతను విన్నవించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి నిధులు విడుదల చేస్తూ వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వులు అంగరంగ వైభవంగా మినీ మేడారం జాతరకు రంగం సిద్ధం సీఎం రేవంత్ రెడ్డికి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకి కృతజ్ఞతలు తెలిపిన పరకాల శాసనసభ్యులుఎమ్మెల్యే చొరవకు హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ ప్రజలు.అగ్రంపహాడ్ మినీ మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర ఇంతవరకు జరగని విధంగా ఈసారి అంగరంగ వైభవంగా జరుపుకునేందుకు రంగం సిద్ధమైంది. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చొరవతో హన్మకొండ జిల్లా ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్ లో భక్తుల సౌకర్యార్థం సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.59.65లక్షల నిధులను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో.2ను విడుదల



చేసి ఉత్తర్వులు జారీ చేశారు జాతర నిర్వహణకు సంబంధించి గత నెల డిసెంబర్ 23న అగ్రంపహాడ్ లోని సమ్మక్క-సారలమ్మ గద్దెల దగ్గర జాతర ఏర్పాట్లపై అధికారులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశం సత్ఫలితాన్నిచ్చింది.జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తాగునీరు పారిశుధ్యంతో పాటు రోడ్లు ఇతర వసతుల ఏర్పాట్లకు రూ.59.65 లక్షల నిధులు అవసరమని గుర్తించారు జాతర అంశంపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పట్టుబట్టారు. జాతర విశిష్టతను దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి ముఖ్యమంత్రికి విన్నవించి అభ్యర్థించి నిధులను రాబట్టారు ఫిబ్రవరి 21 నుండి ఫిబ్రవరి 24 వరకు ములుగు జిల్లాలోని మేడారం జాతరతో పాటు ఏకకాలంలో నిర్వహించే అగ్రంపహాడ్‌లోని మినీ-మేడారం జాతరకు భారీగా ఏర్పాట్లు చేయనున్నట్లు రేవూరి ప్రకాశ్ రెడ్డి తెలియజేశారు తన విజ్ఞప్తికి స్పందించి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహకరించిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకి రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులతో జాతర భక్తులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు తెలంగాణ రాష్ట్రంలో మినీ మేడారం జాతరగా జరిగే ఈ జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు తెలంగాణ ఇతర జిల్లా నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని చెప్పారు భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

# సంక్రాంతి సైన్స్ ఓదెల చంద్రమౌళి సైన్స్ ఉపాధ్యాయుడు ప్రభుత్వ ఉద్యోగి


**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** భారతదేశ పండుగలు ప్రపంచ సంక్షేమం కోసమే సంక్రాంతి అంటే సకల సంతోషాన్ని ఇచ్చే వెలుగుల పండుగ 1.భోగి మంటలు అంటే ప్లాస్టిక్ వ్యర్థాల మంటలు కాదు! సమాజంలో ఉండే చెడును తొలగించి మంచిని ఆహ్వానించడం2.గొబ్బెమ్మలు అంటే వ్యర్థ పదార్థం కాదు వాతావరణాన్ని శుద్ధి చేసే ఒక దివ్య ఔషధం సంక్రాంతి అంటే సకల సంతోషాన్ని ఇచ్చే పండుగ ఇది భారతదేశం అంతట వివిధ పేర్లతో జరుపుకుంటూ ఉంటారు. భారతదేశంలో జరిగే ప్రతి పండగ పర్యావరణానికి సకల మానవాళికి వారి జీవన విధానానికి ఉపయోగపడుతుంది పిలనడంలో ఎటువంటి సందేహం లేదు సంక్రాంతి సాధారణంగా జనవరి 14 లేదా 15వ తేదీలలో జరుపుకుంటారు ఈ సమయంలో సూర్యుడు మకర రాశి లో ప్రవేశిస్తాడు అంటే సూర్యుడు ఈరోజు నుండి ఉత్తరం వైపుకు తిరగడం ప్రారంభిస్తాడు ఆరు నెలలు ఉత్తరం వైపు డిసెంబర్ 21 నుండి జూన్ 21 వరకు ప్రయాణం చేస్తాడు.దీనిని ఉత్తరాయణం అంటారు.జూన్ 22 నుండి డిసెంబర్ 20 వరకు దక్షిణం వైపు ప్రయాణం చేస్తాడు దీనిని దక్షిణాయనం అంటారు .వేదాల ప్రకారం దేవతలకు ఒక దక్షిణాయనం ఒక రాత్రిగా . ఉత్తరాయణం ఒక పగలుగా భావిస్తారు.అంటే రాత్రి నుండి పగలుకు మనం చేరుకున్నాం. కాబట్టి ఇక సంతోషాలకు అవధులు లేవు అని ఒక శుభ సూచకంసంక్రాంతిని ముఖ్యంగా మూడు రోజులు జరుపుకుంటారు అందులో మొదటి రోజున భోగి అని పిలుస్తారు భోగి అనగా సుఖం భోగం అని అర్థం భోగి మంటలు ఆవు పేడతో చేసిన పిడకలు ఆవు నెయ్యి మామిడి చెట్టు కొమ్మలు



ఇలా ఎన్నో ఔషధ గుణాలు కలిగినటువంటి పదార్థాలను ఈ భోగి మంటల్లో ఉపయోగిస్తారు దీనివల్ల ఓధనుర్మాసంలో వచ్చే క్రిములు కీటకాలు చెడును చేసేటువంటి ఓవైరస్ బ్యాక్టీరియా చనిపోతుంది అదే విధంగా గాలిని శుద్ధి చేస్తుంది సాధారణంగా ఈ మాసంలో శ్వాస సంబంధ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఈ మంటల వెచ్చదనానికి ఆ వైరస్ కాస్త చనిపోతుంది.కానీ నేడు ప్లాస్టిక్ వ్యర్థాలను కవర్లను బట్టలను కాల్చడం వల్ల వాతావరణానికి హాని జరుగుతుంది తప్ప దీని వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు కాబట్టి భోగి మంటల్లో మనం చూడాల్సిన నిజం ఏంటంటే మనిషిలో ఉండేటువంటి చెడు అలవాట్లను వదులుకుంటూ మంచి అలవాట్లను ఉంచుకోవాలని చెప్పేటువంటి ఒక పండగ అదే విధంగా సంక్రాంతి రోజు ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఇంట గుమ్మము ముందు వాకిళ్లలో ఆ ముగ్గుల మధ్యలో ఉంచుతారు దీని వలన సైన్స్ ప్రకారము ఆవు పేడ కానీ ఆవు మూత్రం గానీ ఎన్నో ఔషధ గుణాలు కలిగి ఉన్నాయని నేటి నేటి పరిశోధనల తెలియజేస్తున్నాయి దీనివల్ల ఇంట్లోకి క్రిములు రాకుండా కాపాడగలుగుతుంది.మరియు గొబ్బెమ్మ పైన పెట్టేటువంటి గరిక గడ్డి వలన మనకు అల్సర్ వంటి రోగాలను న్యాయం చేసుకోవచ్చు అదే విధంగా దానిపైన ఉంచిన పిండి కూరతో మూత్రపిండాలలో రాళ్లను సైతం కలిగించవచ్చు అని పరిశోధనలు చెప్తున్నాయి అంతేకాకుండా సంక్రాంతి సమయంలో ముగ్గులలో బియ్యపు పిండితో చేయడం వల్ల పక్షులు చీమలు ఎన్నో రకాల జీవజాతులు వాటిని తిని జీవిస్తాయి దానికోసం మనము ఈ విధంగా పండుగను ముగ్గులతో అలంకరించుకుంటూ ఉంటారు. భారతదేశం ఒక వ్యవసాయ దేశం. వ్యవసాయం చేసే రైతు చల్లగా ఉన్నప్పుడే దేశం సమాజం సుభిక్షంగా ఉంటుంది అందుకే ఈ సంక్రాంతి పండుగ రోజున రైతులు పండించిన పంటలన్నీ చేతికి వస్తాయి కాబట్టి వారు ఎంతో సుఖసంతోషాలతో ఈ పండుగను జరుపుకుంటూ ఉంటారు.ఇలా భారతదేశంలో జరిగే ప్రతి పండుగ వెనుక ఎంతో సైన్స్ దాగి ఉంది అందుకే మన పండుగలను అంతఃకరణ శుద్ధితో పాటిద్దాం మన దేశాన్ని ఈ ప్రపంచాన్ని భూమిని రక్షిద్దాం.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా జరభద్రం

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** సంక్రాంతి పండుగ సందర్భంగా చాలా మంది తమ సొంత గ్రామాలకు గాని పట్టణాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మట్టెవాడ.సిఐ వెంకటేశ్వర్లు ప్రజలకు సూచించారు సంక్రాంతి పండుగ దృష్యా చోరీల నియంత్రణకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సంధర్భంగా ప్రజలకు పలు సూచనలు చేశారు.ఇంట్లో బంగారు నగలు నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం లేదాఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి.బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతోపాటే తీసుకెళ్లాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు ఇంటి తలుపులకు వీల్ లాక్ వేయాలి.




# సేవకు నిదర్శనం..లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్

**- మార్కెటింగ్ డిస్ట్రిక్ట్ లైన్స్ చైర్మన్ పల్లపోతు శ్రీనివాస్**

**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్వ్యవస్థాపక అధ్యక్షులు మెల్విన్ జోన్స్ జయంతిని పురస్కరించుకొని శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శ్రీ సత్యసాయి అనాధ ఆశ్రమంలో వృద్ధులకు, అనాధ విద్యార్థులకు భోజన వితరణ కార్యక్రమం జరిగింది. అనంతరం కేక్ కటింగ్ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెటింగ్ డిస్ట్రిక్ట్ లైన్స్ చైర్మన్ పల్లపోతు శ్రీనివాస్ మాట్లాడుతూ జీవిత బీమా సంస్థలో ఏజెంట్ గా ఉంటూ మన సంపాదనలో కొంత ఇతరులకు సహాయ సహకారాలు అందించాలని ముఖ్య ఉద్దేశంతో 1917 సంవత్సరంలో అమెరికాలో లైన్స్ క్లబ్ ని స్థాపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 216 దేశాల్లో సేవలందిస్తుందని ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కంటి పరీక్ష ఉచిత కేంద్రాలు శస్త్ర చికిత్సలు క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగంగా పాఠశాలలో అనేక మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విరివిగా మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు.

**చైతన్య కృష్ణ జన్మదిన వేడుకలు..**

నలంద వివేకవర్ధని శ్రీవిద్య సంస్థల అధినేత మెదరమెట్ల చైతన్య కృష్ణ జన్మదిన వేడుకలు సత్యసాయి అనాధ వృద్ధాశ్రమంలో జరిగాయి. లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరి, కార్యదర్శి లగడపాటి రమేష్ చంద్, కోశాధికారి చెరకు శ్రీనివాస్, సీనియర్ లైన్స్ క్లబ్ సభ్యులు మోరిషెట్టి మోహన్ రావు, సభ్యులు అడుసుమిల్లి జయప్రకాష్, సతీష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఆర్టీసీ కండక్టర్ కుమార్తె ఎన్నిక



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** నర్సంపేట ఆర్టీసీ నర్సంపేట డిపోలో విధులు నిర్వర్తిస్తున్న కండక్టర్ సంధ్య కుమార్తె బరిగెల తేజశ్రీ ఈ నెల18 నుండి చెన్నైలో జరుగబోయే ఖేలో ఇండియా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైనట్లు తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎంయూ) నర్సంపేట డిపో సెక్రటరీ గొలనకొండ వేణు శనివారం మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల హైదరాబాద్ లో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఖేల్ ఇండియా కబడ్డీ సెలక్షన్స్ జరిగినవి అందులో ఆర్టీసీ నర్సంపేట డిపోకి చెందిన కండక్టర్ సంధ్య కూతురు తేజశ్రీ ములుగు జిల్లా కబడ్డీ అసోసియేషన్ తరుపున ఆడి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయ స్థాయికి ఎన్నికైనట్లు వేణు తెలిపారు పరకాల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యను అభ్యసిస్తున్న తేజశ్రీ ఈ నెల 18 నుండి 21 వరకు చెన్నైలో జరగబోయే ఖేలో ఇండియా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలో ఆడుతున్నందుకు ఇటు డిపో ఉద్యోగులు అటు ఎల్గూరు రంగంపేట గ్రామస్థులు అభినందిస్తున్నారు.

## దొంగతనాల నివారణకు రాచకొండ పోలీసు వారి మనవి

**తెలంగాణ వీణ/ఉప్పల్:** రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లే వారికి దొంగతనాల నివారణకు రాచకొండ పోలీసు వారి మనవి, మీరు ఊరికి వెళ్లే సమయంలో వీలైనంత మేరకు ఇంటిలో విలువైన వస్తువులు నగదు పెట్టకండి వాటిని బ్యాంకు లాఖరులలో లేదా భద్రంగా ఉన్నచోట దాచుకోవడం ఉత్తమం, ఇంటిముందు తలుపులకు సెంట్రల్ లాక్ వేసి బయటకు పెట్టకండి, ఇంటి తలుపుల ముందు చెప్పులు ఉంచండి బయట గేటుకు లోపల నుండి తాళం వేయండి ఇంట్లో ముందు గదిలో లైట్ వేసి ఉంచండి పేపర్ బాయ్ మరియు పాలు వేసే వాళ్లకు రావద్దని చెప్పండి, ఇంట్లో ఇనుప బీరువాలో ఎట్టి పరిస్థితులలో నగదు బంగారు ఆభరణాలు దాయకండి మీరు ఊరికి వెళ్లేటప్పుడు మీకు నమ్మకమైన వారికి స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వండి బయటకు వెళ్లేటప్పుడు వాకిట్లో ముగ్గులు వేసేటప్పుడు మెడలోని బంగారు ఆభరణాలు జాగ్రత్త, మీ ఇంట్లో మీ కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు తాళం కనిపించకుండా డోర్ కంటెంట్ వేసి వెళ్ళండి మీరు ఎవరికైనా అనుమానం వస్తే 100 నెంబర్ టోల్ ఫ్రీ నెంబర్‌కు గాని పోలీస్ కంట్రోల్ రూమ్ 8712662666 కు గాని లేదా వాట్సాప్ నెంబర్8712662111కు డయల్ చేయమని పోలీస్ కమిషనరేట్ కార్యాలయం హెచ్చరించడం అయినది.

## రామంతపూర్ శ్రీ నగర్ కాలనీలో ముగ్గుల పోటీలో మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వరరావు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** శ్రీనగర్ కాలనీ ముగ్గుల పోటీ కార్యక్రమం లో పాల్గొని , ముగ్గుల పోటి లో గెలిచిన వారికి ప్రథమ , ద్వితీయ , తృతీయ బహుమతులని మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు చెతులమీదగా అందించటం జరిగింది ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు , కాలనీ ప్రెసెడెంట్ సంతోష్,ఆది సతిష్ ,మధు ముత్యాల,కె బుచ్చిబాబు,రాజేష్, ఉపేందర్ తదితరులు పాల్గోన్నారు.



## పతంగులు ఎగరవేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలి: తుంగతుర్తి రవి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ప్రజలందరికీ ముందుగా భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. సంక్రాంతికి పతంగులు ఎగరేస్తున్నారా? అయితే జాగ్రత్త పాటించాలి. విద్యుత్ తీగలు, సెల్ఫోన్ టవర్లు ఉన్న చోట ఎగుర వేయవద్దు. గాలిపటాల కోసం రోడ్ల వెంట పరుగులు తీయవద్దు. ఖాళీ ప్రదేశాలు, గ్రౌండ్లలో మాత్రమే ఎగుర వేయాలి. పతంగుల కోసం ఒక మిద్దె నుంచి మరో మిద్దెపైకి దూకే ప్రయత్నం చేయవద్దు. విద్యుత్ తీగలు, స్తంభాలు, చెట్లపై పతంగులు పడితే తీసుకునే ప్రయత్నం చేయవద్దు. పిల్లలపై తల్లిదండ్రుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి మీ క్షేమం కోరే తుంగతుర్తి రవిఆర్ వి ఫౌండేషన్ వ్యవస్థాపకులు.పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్నారు.

## సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

**- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న**



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** సంక్రాంతి పండుగ ప్రతి ఇంటాసిరిసంపదలు కురిపించాలని ఏలూరు జిల్లా కలెక్టర్వె.ప్రసన్న వెంకటేష్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ పండగను ఆనందంగా జరుపుకోవాలని, అందరికీ ఈ సంక్రాంతి శుభం కలిగించాలన్నారు. రైతులు వేసిన పంటలు బాగాపండాలని ఆకాంక్షించారు.జిల్లా సర్వతోముఖాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** సంక్రాంతి పండుగ ఏలూరు జిల్లాలోని ప్రతి ఒక్కరి జీవితంలో క్రొత్త వెలుగులు నింపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాల ఈ సంక్రాంతి అందరి ఇంటా కలలపంట పండించాలని ఆమె ఆకాంక్షించారు.

## పక్క లోకల్ అభ్యర్థి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు

**వైఎస్సార్సీపీ మండల యూత్ లీడర్ కాళంగి శ్యాంసన్**



**తెలంగాణ వీణ/చింతలపూడి:** చింతలపూడి నియోజవర్గంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా విజయరాజు ను వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం జరిగింది, సీఎం జగన్మోహన్ రెడ్డి విజయ రాజు ను నియమించడానికి ముఖ్య కారణం ఆయన లోకల్ వ్యక్తి మరియు ముఖ్యంగా విజయరాజు లో సేవ గుణం ప్రజల్లో మమేకంగా కలసి ఉండటం సామాన్య ప్రజలు అధికారుల్లో మంచి పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యక్తి కావటం విశేషం అన్ని కోణాల్లో పరీక్షించి విజయ రాజును వైఎస్సార్సీపీ చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి గా నియమించడం జరిగిందని చింతలపూడి వైఎస్సార్సీపీ యూత్ లీడర్ శ్యాంసన్ తెలిపారు.

# బలోపేతం కోసం కృషి చేయాలి

**- బీఎస్పీ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్**

**- బీఎస్పీ జిల్లా నూతన కమిటీ నియామకం**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** గ్రామ స్థాయి నుంచి బీఎస్పీ పార్టీ బలోపేతం కోసం ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ సూచించారు. పట్టణంలోని వర్తకసంఘం కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నడిపింటి మధు అధ్యక్షతన శనివారం జరిగిన జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. భవిష్యత్తులో జరగనున్న పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పి పార్టీ జెండా ఎగురవేస్తమని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బీఎస్పీ పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగడమే పనిగా పెట్టుకున్నట్లు చెప్పారు. డబ్బు ఓటు బ్యాంకు రాజకీయాలు కులాలను మతాలను విడదీస్తూ వారి మధ్య కుమ్ములాటలు పెట్టి రాజ్యాధికారాన్ని సాధించడం పార్టీ సిద్ధాంతం కాదని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరిచి వాటి ద్వారా ఎన్నికల్లో గెలుపొందడమే లక్ష్యమని అన్నారు. బీఎస్పీ పార్టీ ఏనుగు గుర్తును రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా ప్రచారం చేయడంలో సఫలీకృతమయ్యామని అతి తక్కువ సమయంలో ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. రానున్న కాలంలో బీఎస్పీ పార్టీకి అద్భుతమైన అవకాశాలు రానున్నాయని నిజమైన కార్యకర్తలు పార్టీ కోసం పనిచేసిన వారికి కచ్చితంగా సముచితమైన స్థానం దక్కుతుందని అన్నారు. చిన్నచిన్న పొరపాట్లు ఆటుపోట్లు సహజమని వాటిని తట్టుకుని నిలబడ్డప్పుడే నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటామని తెలిపారు.తదనంతరం నూతన జిల్లా కమిటీని నియమించారు. జిల్లా ఉపాధ్యక్షుడుగా సిద్ధార్థ పూలే, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బూర్గుల కరుణాకర్, జిల్లా కోశాధికారిగా గాడిద దామోదరు, జిల్లా కార్యదర్శి కేసుపాక కృష్ణ, సహాయ కార్యదర్శిగా భాగవతపు సతీష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నాగుల రవికుమార్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జులు తాడికల శివకుమార్, నల్లగట్ల రఘు, జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## దేశానికే తలమానికంగా డా.బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం

**- అందరివాడైన అంబేద్కర్ స్మృతివనం, 125 అడుగుల విగ్రహ ప్రారంభోత్సవానికి కుల, మత, ప్రాంతీయ బేధాలు లేకుండా మానవతా వాదులంతా హాజరై విజయవంతం చేయాలి**

**- ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ విజ్ఞప్తి**



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** ఆంధ్రప్రదేశ్ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దేశానికే తలమానికంగా నిలవనుందని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. శనివారం ఏలూరు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ సుమారు రూ.400 కోట్లతో విజయవాడ స్వరాజ్య మైదానంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఈక్వాలిటీ ఆఫ్ లిబర్టీగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందన్నారు. బడుగు,బలహీనవర్గాలవారు అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విజయవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్ గా నిలిచే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికిరాష్ట్రం నలుమూలల నుంచి ప్రతి ఒక్కరూ కుల, మత, పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.అంబేద్కర్ భావజాలంతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అందరివాడైన అంబేద్కర్ స్మృతివనాన్ని అన్ని సదుపాయాలతో ఏర్పాటుచేశారన్నారు. ప్రతి ఒక్కరినీ ఆకర్షించేలా అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, లైబ్రరీవంటి వాటితో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమన్నారు. అటువంటి ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, ప్రతిఒక్కరూ పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఇందులోభాగంగా ఈ నెల 19వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో పండగ వాతావరణంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, వీటిలో రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని విక్టర్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.సమావేశంలో పొలిమేర హరికృష్ణ,మొండెం సంతోష్ కుమార్, మేతర అజయ్ బాబు,మత్తే బాబి జుజ్జువరపు రవి ప్రకాష్. గొల్ల కిరణ్ సంఘ మధు. తదితరలు పాల్గొన్నారు.

## అది సింగరేణి స్థలమే...

**- కట్టుబడినీ కూల్చాలి - కోట శివశంకర్ డిమాండ్**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రైతు బజార్ మార్కెట్ ఏరియాలో ఉన్న సింగరేణి షాపింగ్ కాంప్లెక్స్ కు సంబంధించిన ఖాళీ స్థలం సింగరేణి కంపెనీదేనని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివ శంకర్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఒక వ్యాపారి కంపెనీ స్థలాన్ని ఆక్రమించి సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని పేర్కొన్నారు. కబ్జాదారుడు దొంగ కాగితాలు సృష్టించి ఆ స్థలం తనదే అంటూ బుకాయించడం దారుణమన్నారు. కబ్జాదారుడుపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## తెలుగు రెండు రాష్ట్రాల ప్రజలారా...

# బి అలర్ట్....

## - రామమందిరం పేరుతో మీకు వాట్సాప్లో ఈ మెసేజ్ వచ్చిందా? అయితే తస్మాత్ జాగ్రత్త!: తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ హెచ్చరిక

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ ఈవెంట్కు వీఐపీ టిక్కెట్ల పేరుతో సైబర్ నేరాళ్ల గాళ్ళు రెచ్చిపోతున్నారు.ఏపీకే ఫైల్ను డౌల్ లోడ్ చేసుకోమని సందేశం వస్తే అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.ఏపీకే ఫైల్స్ డౌన్ లోడ్ చేస్తే మీ డేటాను దోచుకుంటారని తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ హెచ్చరించారు.సైబర్ నేరగాళ్లు ప్రజల నుంచి డబ్బులు కొట్టేయడానికి ఏ అవకాశాన్నీ వదులుకోరు. ప్రజలకు ఆసక్తిని కలిగించే ఏ అంశం అయినా దోచుకోవడానికి మార్గంగా ఎంచుకుంటారు. గత కొన్నిరోజులుగా దేశంలో రామమందిరం ప్రాణప్రతిష్ఠపై చర్చ సాగుతోంది. కోట్లాదిమంది హిందువులు రామాలయ ప్రారంభోత్సవం వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. సైబర్ నేరగాళ్ళు చివరకు రామమందిర ప్రారంభోత్సవ ఈవెంట్ను కూడా వదలలేదు. ఈ నెల 22వ తేదీన ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా రామమందిరం ప్రారంభం కానుంది.దీంతో సైబర్ నేరగాళ్లు కొత్త మోసానికి తెరతీశారు. అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవానికి వీఐపీ టిక్కెట్ల పేరుతో వాట్సాప్కు ఏపీకే ఫైల్ను పంపిస్తున్నారు. వీటి పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందే... దీనిపై క్లిక్ చేస్తే మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు తస్కరణకు గురయ్యే అవకాశముంది. దీనికి సంబంధించి టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు.'అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ ఈవెంట్కు వీఐపీ టికెట్లు కావాలా? అయితే ఈ లింక్ క్లిక్ చేయండి. డైరెక్టా ఈ ఏపీకే ఫైల్ను డౌన్లోడ్ చేసుకోండి.' అని మీకు వాట్సాప్లో మెసేజ్ వచ్చిందా? అయితే తస్మాత్ జాగ్రత్త! ఇలాంటి మెసేజ్లోని లింక్స్ క్లిక్ చేసినా, ఏపీకే ఫైల్స్ డౌన్లోడ్ చేసినా.. ఇక అంతే! మీ డేటాను సైబర్ నేరగాళ్లు దోచుకుంటారు. మీ వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ వివరాలన్నీ తస్కరించి మోసాలకు తెగబడుతారు." అంటూ సజ్జనార్ హెచ్చరిక ట్వీట్ చేశారు.




# కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలి

**తెలంగాణ వీణ/ఉప్పల్:** జీవన్ జ్యోతి బీమా యోజన 436 రూపాయలు చెల్లిస్తే 2 లక్షల బీమా పీఎం సురక్ష బీమా యోజన కింద 20రూ" బీమా చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల బీమాసబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంరైతు వేదికలు, డంపింగ్ యార్డు, స్మశాన వాటికలు, గ్రామపంచాయతీ నిర్మాణాలు కేంద్రం నిధులతోనే నిర్మాణం తెలంగాణలో రెండు లక్షల 65 వేల డబుల్ బెడ్ రూమ్ కేంద్ర నిధులతో నిర్మాణంమూడు సంవత్సరాలు,ఇంకా ఐదు సంవత్సరాలు ఉచిత రేషన్ బియ్యం ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీదిమేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డిమేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండల్ మరిపల్లి గూడ గ్రామం సర్పంచ్ మంగమ్మ గారి అధ్యక్షతన వికాసి భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమము నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్ రెడ్డి సినీ సర్టిఫికేషన్ నెంబర్ మైపాల్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని. జీవన్ జ్యోతి బీమా యోజన 436 రూపాయలు చెల్లిస్తే 2 లక్షల బీమా అతిస్తుందని. పీఎం సురక్ష బీమా యోజన కింద 20రూ" బీమా చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణిస్తే 2 లక్షల రూపాయలు బీమ వర్తిస్తుందన్నారు. ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన,పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన తదితర స్టాళ్లను సందర్శించారు. వివక్షకు తావులేకుండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను బాగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో ప్రధాని విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి పేదవారిని అభివృద్ధికీ అన్ని సదుపాయాలూ అందించాలనే ఉద్దేశంతో వివిధ విధానాలు, పథకాలను ప్రభుత్వం ప్రారంభించిందనీ, ఒక పథకానికి 100 మంది లబ్ధిదారులుంటే 100 మందికీ ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మోదీ గ్యారెంటీ వ్యాన్ గ్రామ గ్రామానికీ వెళుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వ్యవసాయ అధికారులు,బ్యాంక్ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దుండిగల్ మండల కాంగ్రెస్ కమిటీ నియామకం



**తెలంగాణ వీణ/దుండిగల్:** కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి ఆదేశాలతో దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దికుంట నవీన్ రెడ్డి మండల కమిటీని నియమించారు.దుండిగల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా గడ్డం విజయ్ చంద్ర జనరల్ సెక్రటరీగా దూసకంటి పద్మారావు బాధ్యతలు స్వీకరించారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ మినీ శిల్పారామంలో ఈరోజు నుండి సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. సంక్రాంతి గంగిరెద్దులు ఉప్పల్ మినీ శిల్పారామంలో సందడి చేసాయి. గంగిరెద్దుల ఆటలు సందర్శకులను ఆకట్టుకున్నవి. సందర్శకులు చిన్న పిల్లలు గంగిరెద్దులను చూసి మురిసిపోయారు. శనివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వరా నృత్యానికేతన్ ప్రతిభారాజ్ గౌడ్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నవి. ఏకదంతాయ, ఒకపరి ఒకపరి, కొలువై ఉన్నడేయ్, రామాయణ శబ్దం, తక్కువేమి మనకు, పంచాక్షరీ స్తుతి, నీలమేఘ , గోవిందా అంశాలను సునీతా, హేమప్రియా, క్షమంతా, దీక్షిత, ఆకాశయా, దివ్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# 6 గ్యారంటీల దరఖాస్తులో తప్పులుంటే ఫోన్ చేయండి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** దరఖాస్తుల్లో తప్పులుంటే ఫోన్ చేయండి.. సీఎం రేవంత్ ఆదేశంప్రజా పాలన దరఖాస్తుల్లో తప్పులున్న దరఖాస్తులను పక్కన పెట్టొదు.. వారికి ఫోన్ చేసి సరైన వివరాలు సేకరించి డేటా ఎంట్రీ చేయాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం.

# విద్యా వాలంటీర్లకు జీతాల చెల్లింపు




**తెలంగాణ వీణ/ఉప్పల్:** చర్లపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా వాలంటీర్లగా పని చేస్తున్న సునీత మంజుల గార్లకు బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా వారి జీతాలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విద్యా వాలంటీర్లకు తమ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జీతాలు చెల్లించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, హెడ్మాస్టర్ శోభా రెడ్డి, విజయ్ కుమార్, గురు నందన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**- ఎమ్మెల్యే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**తెలంగాణ వీణ/ఉప్పల్:** సంక్రాంతి పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భోగి, సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో నివసిస్తున్న తెలుగు వారందరికి ఎమ్మెల్యే ఒక ప్రకటనలోశుభాకాంక్షలు చెప్పారు.ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.అందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే అభిలషించారు.పతంగులు ఎగరేసేవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,రోడ్లపై పరుగెత్తవద్దని,ఒక భవనంపై నుంచి వేరే భవనాలపైకి గంతులేయడం, విద్యుత్ తీగలు,స్థంభాలకు దూరంగా ఉండాలనిచిన్నారులు, యువతకు హితవు పలికారు. ఆలేటి రమేష్ పీఏ టూ ఉప్పల్ ఎమ్మెల్యే.

# ఉప్పల్ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభకాంశాలు: కార్పొరేటర్ బన్నాల



**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు సంక్రాంతి పండగను పురస్కరించుకొని ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు ప్రత్యేకంగా చిల్కానగర్ డివిజన్ ప్రజలకు భోగి,సంక్రాంతి, పండగ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతోటి అష్టైశ్వర్తోటి సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని కోరుతున్నట్టు తెలిపారు.

# కాప్రా డివిజన్ గాంధీ నగర్‌లో ముగ్గుల సంబరాలు..

**- హాజరైన మందముల పరమేశ్వర్ రెడ్డి**



**తెలంగాణ వీణ/ఉప్పల్:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కాప్రా డివిజన్ గాంధీ నగర్‌లో ముగ్గుల సంబరాలు ఘనంగా జరిగాయి.కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి విట్టల్ నాయక్ అద్వర్యం లో ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.విజేతలకు నగదు బహుమతులను పరమేశ్వర్ రెడ్డి ,స్వర్ణరాజ్ శివమణి అందచేశారు.కార్యక్రమంలో. సీతారాం రెడ్డి ,అంజి రెడ్డి ,కె నాగరాజ్ ,పెద్దిశ్రీనివాస్ ,పెద్ది నాగరాజ్ ,టిల్లు యాదవ్, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి రాకేష్ ,పూర్ణ యాదవ్ ప్రవీణ్ ,లింగం ,శివానంద్ ,కిషోర్ ,సత్యనారాయణ ,గడ్డం ప్రసాద్ ,అజీజ్ ,యాదగిరి ,పోచయ్య ,శివ ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దళిత క్రైస్తవ దండోరా రాష్ట్ర కోఆర్డినేటర్గా కాశీ సతీష్

**- దక్షిణాది రాష్ట్రాల కో..ఆర్డినేటర్ గా రఘు ముద్రి పీటర్ నియామకం**

**తెలంగాణ వీణ/ఓయూ:** దళిత క్రైస్తవ దండోరా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గా కాశీ సతీష్ కుమార్ మాదిగ ను అదే విదంగా దక్షిణాది రాష్ట్రాల కోఆర్డినేటర్ గా రఘుముద్రి పీటర్ ను నియమించినట్లు జాతీయ కోఆర్డినేటర్ ప్రొ. డాక్టర్ గాలి వినోద్ కుమార్ తెలిపారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ ముందు నియామక పత్రాలను శనివారం అందజేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం భారత పౌరులందరికి అధికరణ 25,26 ప్రకారం మత స్వేచ్ఛ సమానం గా కల్పించినా దళితులకు మాత్రం రాష్ట్రపతి ఆర్డర్ 1950 పేరా 3 ప్రకారం హిందూ మతం నుండి క్రైస్తవ మతం లేదా ఇస్లాం లోకి మారితే15శాతం రిజర్వేషన్లు రద్దు అవడం రాజ్యాంగ వివక్షత అని దాన్ని వెంటనే తొలిగించి దళిత క్రైస్తవుల కు ఒసి , బీసీ,ఎస్టీ క్రైస్తవులకు ఇచ్చినట్లు దళిత క్రైస్తవుల 15శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. ఇదే అంశం పై వరంగల్ లో ఫిబ్రవరి లేదా మార్చ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# వర్జీనియా పొగాకు రైతులను ఆదుకోవాలి



**తెలంగాణ వీణ/జీలుగుమిల్లి:** ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన వర్జీనియా పొగాకు రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం జీలుగుమిల్లి మండలం పాములవారి గూడెంలో పొగాకు రైతుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్జీనియా పొగాకు రైతులు మిచాంగ్ తుఫాను వలన, గత ఏడాది వడగళ్ల వానల వలన తీవ్రంగా నష్టపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాల వలన జరిగిన పొగాకు పంట నష్టాలకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. పొగాకు బోర్డు నిధి నుండి ఒక్కో రైతుకు రూ.10 వేలు చొప్పున వడ్డీ లేని రుణంగా ఇస్తున్నట్లు చెబుతున్నా దీనివలన పొగాకు రైతులు కోలుకునే పరిస్థితి ఉండదని, ఇది కంటి తుడుపు చర్య మాత్రమేనని అన్నారు. పంట నష్టాలకు అనుగుణంగా పరిహారం ఇచ్చి ఆదుకోకపోతే అప్పులు తీర్చే మార్గం లేక పొగాకు రైతులు మరింతగా ఇబ్బందులు గురవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. నష్టపోయిన పొగాకు రైతులను అన్ని విధాల ప్రభుత్వాలు, పొగాకు బోర్డు ఆదుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, సింహాద్రి శ్రీనివాసరావు, బిక్కిన వీర సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీ రోడ్లు , డ్రైనేజీలను పరిశీలించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు పట్టించుకోక వివక్ష గురైన హనుమకొండ 2వ డివిజన్ గుండ్లసింగారం ఇందిరమ్మ కాలనీలో ఏ ఈ డి ఈ లతో కలిసి పర్యటించి అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ ల సమస్యల మరియు కమిటీహాల్ స్మశానవాటిక ఇతరత్ర సమస్యల మీద స్మార్ట్ సిటీ ఫండ్స్‌తో శాశ్వత పరిష్కార దిశగా ముందుకు తీసుకొని వెళ్తానని హామీ ఇచ్చి కాలనీలోని భవాని దేవి, హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిల్లి వెంకట్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్ 2వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొన్నాల రఘు స్థానిక కార్పొరేటర్ రవి నాయక్ మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన తో పాటు స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిమానుల తో పాటు కాలని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో బీటీ రోడ్లకు శంకుస్థాపన





**తెలంగాణ వీణ/ఏలూరు జిల్లా:** పెదవేగి మండలం లక్ష్మీపురం పంచాయతీ నందు వీరంపాలెం నుండి నాగుల దేవుని పాడు వరకు బి. టి రోడ్డు శంకుస్థాపన చేసిన దెందులూరు శాసనసభ్యులు కొట్టారు అబ్బాయి చౌదరి మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి గంట పద్మ శ్రీ ప్రసాద్. అలాగే దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ అప్పన ప్రసాద్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మంగపేట ఎస్ఐతో ప్రజాపక్షం క్యాలెండర్ ఆవిష్కరణ

**తెలంగాణ వీణ/ములుగు:** మంగపేట మండల పోలీస్ స్టేషన్ హౌస్ అధికారి గోదారి రవికుమార్ శనివారం నూతన సంవత్సర .ప్రజాపక్షం.దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఎస్ ఐ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి అక్షరం ప్రజల కోసం పని చేసే పత్రిక ప్రజాపక్షం అని మండల ప్రజలకు సంక్రాతి పండుగ శుభాకాంక్షలు ప్రజాపక్షం దినపత్రిక ద్వారా తెలియ జేశారు ఈ ఆవిష్కరణ లో మండల రిపోర్టర్ తాళ్లూరి మధుకర్ మిత్రులు టి9 జిల్లా ఇంచార్జి అచ్చే మహేష్ బోడ ప్రవీణ్ నూతి వెంకటేశ్వర్లు సామల సాంబశివరావు పాల్గొన్నారు.



# కాశీబుగ్గలో మై మాస్టర్ పాఠశాలలో ముగ్గుల పోటీలు

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు మొదలయ్యాయి పండుగ వేళ బడులు కళాశాలలో రంగవల్లులు పోటీలు పతంగుల సందడితో విద్యార్థులను ఉత్సాహపరిచాయి ముత్యాల ముగ్గులు భోగిమంటలు గొబ్బిళ్ళు సాంప్రదాయ దుస్తులతో మందస్తు సంబరాలు సంబరాలు అంటాయి, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వరంగల్ తూర్పు ప్రాంతంలోని కాశిబుగ్గ ఏరియాలో తిలక్ రోడ్డు నందు గణపతి వీధి మై మాస్టర్ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి డి నరేష్ అధ్యక్షత వహించగా అనంతరం సంక్రాంతి విశిష్టతను చిన్నారులకు ఉపాధ్యాయులు తెలియజేశారు ఏటమాదిరిగానే పాఠశాల ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం ఆనందం ఉందని తెలిపారు పాఠశాల ఇంచార్జీ రాణీ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా అందమైన ముగ్గులు తీర్చిదిద్దడంలో విధ్యార్థినీలు చూపుతున్న ఏకగ్రత సృజనాత్మకత ఇతరులను మార్గదర్శకంగా నిలదీస్తుందన్నారు సంక్రాంతి పండగ అనగానే మన అందరికీ గుర్తు వచ్చేది రంగురంగుల గొబ్బెమ్మలు గంగిరెద్దుల ఆటలు పాటలు అందమైన ముగ్గులు చిన్నారులు విద్యార్థులు తమ చిట్టి చేతులతో వేస్తూ మరింత శోభయమానంగా చూడముచ్చటగా ఉందంటూ సంతోషం వ్యక్తం చేశారు ముగ్గులను




ఒకసారి చూసేయండి విద్యార్థులు వేసిన ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి అని తెలిపారు ఈ యొక్క ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి చిన్నారులు విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ ఈ వేడుకల్లో పాల్గొని ఆనందించారు వరంగల్ లోని కాశీబుగ్గ మై మాస్టర్ పాఠశాలలో ముగ్గులు పతంగుల పోటీలు ఎంతో ఉత్సాహంగా సాగాయి విద్యార్థులు



ఒకరు ఒకరు పోటీపడుతూ రంగవల్లులు వేశారు పతంగులు ఎగురవేస్తూ సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా విద్యార్థినిలకు మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య

**- మృతురాలి బంధువుల దాడిలో మృతి చెందిన భర్త**





**తెలంగాణ వీణ/నాగర్ కర్నూల్/అచ్చంపేట:** వారిద్దరు ప్రేమించి పెద్దలను ఎదిరించి పెళ్లి చేసుకున్నారు కాని వారి వివాహ బంధం మూన్నాళ్ల ముచ్చటగానే మారింది. పెళ్లి చేసుకున్న కొన్ని రోజులకే ఇద్దరి మద్య వచ్చిన మనస్పర్థలు, క్షణికా వేశాలు ఇద్దరి జీవితాలకు చరమగీతం పడాయి. అచ్చంపేట పట్టణంలోని ఓప్రైవేటు హాస్పిటల్ లో పని చేస్తున్న ఖమ్మం జిల్లాకు చెందిన నాగార్జున (30) లింగాల మండలం చెన్నంపల్లి గ్రామానికి చెందిన సిందు (26) లు గత మూడు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరు అచ్చంపేట పట్టణంలో నివాసం ఉంటున్నారు. నాగార్జున తమ సమీప బంధువుల హాస్పిటల్ అయిన సర్రాం హాస్పిటల్‌లో పని చేస్తున్నాడు. గత కొంత కాలంగా వీరి మద్య కట్నం కోసం గొడవ జరుగుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో శుక్రవారం భార్య భర్తలు గొడవ పడడంతో సిందు ఉరి వేసుకుని ఆత్మ హత్యా యత్నానికి ప్రయత్నించగా ఆమెను అచ్చంపేట పట్టణంలోనే ప్రథమ చికిత్స చేయించి , అక్కడినుండి నాగర్‌కర్నూల్? జిల్లా హాస్పిటల్‌కు తీసుకు వెల్లారు. పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యులు హైదరాబాద్ రెఫర్ చేశారు. హైదరాబాద్ వెలుతుండగా సిందు మృతి చెంది నట్లు తెలసింది. దీంతో ఆగ్రహించిన మృతురాలి బంధువులు అక్కడే ఉన్న మృతురాలి భర్త నాగార్జునను వేరే వాహనంలో ఎక్కించుకుని చితక బాదడంతో అమన్‌గల్ సమీపంలోకి రాగానే మృతి చెందినట్లు తెలిసింది. సిందు మృత దేహాన్ని అచ్చంపేట హాస్పిటల్‌కు తరలించగా, నాగార్జున మృత దేహాన్ని కల్వకుర్తి హాస్పిటల్‌కు తరలించారు. తమ కూతురిని భర్త నాగార్జునతో పాటు బందువులు డాక్టర్ కృష్ణ, అతని భార్య అనితల వేదింపులే కారనమని మృతురాలి తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. ఈసంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అచ్చంపేట ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు.

# అందరి చూపు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రాజు వైపే

**- వైఎస్సార్సీపీ మండల యూత్ లీడర్ కాళంగి శ్యాంసన్**



**తెలంగాణ వీణ/చింతలపూడి:** చింతలపూడి నియోజవర్గంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా విజయ రాజు ను వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం జరిగింది, సీఎం జగన్మోహన్ రెడ్డి విజయ రాజు ను నియమించడానికి ముఖ్య కారణం ఆయన లోకల్ వ్యక్తి మరియు ముఖ్యంగా విజయ రాజు లో సేవ గుణం ప్రజల్లో మమేకం గా కలసి ఉండటం సామాన్య ప్రజలు అధికారుల్లో మంచి పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యక్తి కావటం విశేషం అన్ని కోణాల్లో పరీక్షించి విజయ రాజును వైఎస్సార్సీపీ చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి గా నియమించడం జరిగింది.

**అసలు ఎవరు ఈ కంభం విజయ రాజు ?**

కంభం విజయ రాజు స్వస్థలం లింగ పాలెం మండలంఅందరి చూపు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రాజు వైపే : వైఎస్సార్సీపీ మండల యూత్ లీడర్ కాళంగి శ్యాంసన్చింతలపూడి నియోజవర్గంలో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా విజయ రాజు ను వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం జరిగింది, సీఎం జగన్మోహన్ రెడ్డి విజయ రాజు ను నియమించడానికి ముఖ్య కారణం ఆయన లోకల్ వ్యక్తి మరియు ముఖ్యంగా విజయ రాజు లో సేవ గుణం ప్రజల్లో మమేకం గా కలసి ఉండటం సామాన్య ప్రజలు అధికారుల్లో మంచి పేరు ప్రఖ్యాతులు పొందిన వ్యక్తి కావటం విశేషం అన్ని కోణాల్లో పరీక్షించి విజయ రాజు ను వైఎస్సార్సీపీ చింతలపూడి నియోజకవర్గ అభ్యర్థి గా నియమించడం జరిగింది.

# బుద్ధ భూమి పుస్తకాల పంపిణీ




**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం టౌన్:** ప్రకృతి ప్రేమికులు నుర్వి రాజశేఖర్, మ్యూజిక్ టీచర్ కొచ్చర్ల దేవరాజులకు కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ కమల రాణి శనివారం బుద్ధ భూమి పుస్తకాలను అందించారు. ఈ సందర్భంగా కమల రాణి మాట్లాడుతూ నుర్వి రాజశేఖర్ ప్రకృతి ప్రేమికులుగా ముద్ర వేసుకొని రోజుకో మొక్క నాటుతూ పచ్చదనంపై ఉన్న ప్రేమ ఎంతుందో అర్థమవుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే రాజశేఖర్ కొన్ని వేల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. రోజుకు ఒక మొక్క నాటడం ప్రక్రియ కొనసాగించడం అభినందనీయమని అన్నారు. రాజశేఖర్ ను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటితే స్వచ్ఛమైన గాలి లభిస్తుందని కమల రాణి పేర్కొన్నారు.

## రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్, చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌కు ఘన స్వాగతం పలికిన పలువురు అధికారులు, దళిత నాయకులు



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** వివిధ జిల్లాలో పర్యటనలో భాగంగా శనివారం ఏలూరు విచ్చేసిన రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమిషన్, చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ ను ఏలూరు అర్ డి వో ఎన్ ఎస్ కె ఖాజావలి,ఏలూరు డి ఎస్ పి ఇ.శ్రీనివాసులు,తహశీల్దార్ బి.సోమశేఖర్,డి పి ఆర్ వో రామచంద్రరావు మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. అదేవిధంగా పలువురు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు,మెండెం సంతోష్ కుమార్,పొలిమేర హరికృష్ణ ,మేతర అజయ్ బాబు మత్తే బాబి,జుజ్జువరపు రవి ప్రకాష్. గొల్ల కిరణ్ .సంఘ.మధు తదితర దళిత. నాయకులు చైర్మన్ విక్టర్ ప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.

# రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే...

**తెలంగాణ వీణ/జంగారెడ్డిగూడెం:** ఎన్నికల అనంతరం రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేరు అని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు.పట్టణ టిడిపి కార్యాలయంలో "శనివారంమీడియా కో- ర్డినేటర్ చెరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు లేని వేయని ఇన్నర్ రింగ్ రోడ్డులోను, ఇసుకలో అలాగే మద్యంలో అక్రమ కేసులు పెట్టి తెదేపా అధినేత చంద్రబాబు నాయుడుని సిఐడి కార్యాలయానికి పిలవడం పదే పదే వేధించడం అత్యంత దుర్మార్గం అని నిరసన వ్యక్తం చేశారు.రానున్న రోజుల్లో టిడిపి, జనసేన అధికారంలోకి రావడం తథ్యం అని శేషు అన్నారు.జిల్లా అధికార ప్రతినిధి పెనుమర్తి రామ్ కుమార్ మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, అన్ని రకాల వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారనిపేర్కొన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపి ఇంటికే అని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నంబూరి రామచంద్రరాజు, చేను ప్రసాద్, కాశాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## షూటర్ విజయ్‌వీర్‌కు ఒలింపిక్స్ బెర్తు.. ఈ ఇద్దరికీ నో చాన్స్

భారత యువ షూటర్ విజయ్‌వీర్ సిద్దూ ప్రతిష్ఠాత్మక ఒలింపిక్స్ బెర్తు దక్కించుకున్నాడు. జకర్తాలో జరుగుతున్న ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్స్‌లో మెరిసిన విజయ్‌వీర్.. 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టోల్‌విభాగంలో ప్యారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు. తద్వారా ఇండియా నుంచి విశ్వక్రీడల్లో బరిలోకి దిగనున్న 17 వ షూటర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు.ఇప్పటివరకూ 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టోల్ విభాగంలో అనీశ్ భన్వాలా, విజయ్‌వీర్ మాత్రమే బెర్తు సొంతం చేసుకున్నారు. శనివారం జరిగిన క్వాలిఫికేషన్ రౌండ్‌లో విజయ్‌వీర్ 577 పాయింట్లు కొల్లగొట్టాడు.



## ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు భారత జట్టు ప్రకటన.. ఇషాన్‌కు షాక్.. పుజారాకు నిరాశ..

స్వదేశంలో ఇంగ్లండ్ జట్టుతో జరగనున్న టెస్టు సిరీస్ కోసం బీసీసీఐ, భారత జట్టును ప్రకటించింది. ఐదు మ్యాచ్ ల టెస్టు సిరీస్ లో భాగంగా ముందుగా రెండు టెస్టు మ్యాచ్ లకు జట్టును ఎంపిక చేసింది. హిట్ మ్యాన్ రోహిత్ శర్మ సారథ్యంలో 16 మంది సభ్యులతో కూడిన టీమిండియాను శుక్రవారం బీసీసీఐ సెలక్షన్ కమిటీ ప్రకటించింది. ఈ జట్టులో ఇద్దరు కొత్త ఆటగాళ్లు ఆవేష్ ఖాన్, ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన వికెట్ కీపర్ ధృవ్ జురెల్ లకు అవకాశం కల్పించారు. తెలుగు కుర్రాడు కెఎస్ భరత్ కు కూడా చోటు కల్పించారు. అయితే, ఇషాన్ కిషన్ కు బీసీసీఐ షాకిచ్చింది.ఇటీవల దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు ఎంపికైన ఇషాన్ వ్యక్తిగత కారణాలతో.. టెస్టు సిరీస్ ప్రారంభానికి ముందే భారత్‌కు తిరిగొచ్చాడు. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో జరగనున్న సిరీస్ కు కిషన్‌ను ఎంపిక చేయలేదు. ఇన్నో ఆశలు పెట్టుకున్న పూజారాకు కూడా నిరాశ తప్పలేదు. ఇటీవల రంజీ ట్రోఫీలో అద్భుత ఫామ్ తో రాణించినా సెలక్టర్లు మాత్రం అతన్ని పట్టించుకోలేదు. గాయం కారణంగా మహ్మద్ షమిని సెలక్టర్లు ఎంపిక చేయలేదు.కాగా, భారత్–ఇంగ్లండ్‌ల మధ్య తొలి టెస్టు.. హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జనవరి 25 నుంచి ప్రారంభం కానుంది. రెండో టెస్టు విశాఖపట్నంలోని వైఎస్ రాజశేఖరరెడ్డి ఏసీఏ–వీడీసీఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరగనుంది.




## సచిన్ టెండూల్కర్‌కు అందిన ప్రాణ ప్రతిష్ట ఆహ్వానం

**ముంబై:** మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్‌కు అయోధ్యం ఆహ్వానం అందింది. జనవరి 22వ తేదీన అయోధ్యలో రామాలయాన్ని ప్రారంభించనున్న విషయం తెలిసిందే. ఆ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖుల్ని ఆహ్వానిస్తున్నారు. దీనిలో భాగంగా మాజీ క్రికెటర్ సచిన్‌కు కూడా ఆహ్వానం అందింది. ఇవాళ ఆయనకు ఆ ఆహ్వాన లేఖను అందజేశారు. శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర సుమారు 8000 వేల మందిని ఈ వేడుకకు ఆహ్వానించింది. ఆ జాబితాలో క్రికెటర్లు సచిన్, విరాట్ ఉన్నారు. బాలీవుడ్ హీరో అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్, వ్యాపారవేత్తలు ముఖేశ్ అంబానీ, రతన్ టాటా ఉన్నట్లు తెలుస్తోంది.



## ఏ ఇండియా టీమ్‌కు సెలక్ట్ అయ్యావ్..? విరాట్, రోహిత్ ఆడేదానికేనా..?





త్వరలో స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరగాల్సి ఉన్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌కు గాను సెలక్టర్లు తొలి రెండు టెస్టులకు ప్రకటించిన జట్టులో అందరిని ఆశ్చర్యపరుస్తూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్‌ను ఎంపికచేసిన విషయం తెలిసిందే. 22 ఏండ్ల ఈ యువ ఆటగాడు దేశవాళీతో పాటు ఐపీఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ తరఫునే గాక ఇండియా 'ఎ' తరఫున దుమ్మురేపుతున్నాడు. ఇటీవల కాలంలో దేశవాళీలోనూ నిలకడగా ఆడుతున్న జురెల్.. భారత జట్టులో చోటు దక్కించుకోవడంపై ఉబ్బితబ్బిబ్బవుతున్నాడు. ఈ విషయం తెలియగానే తన కుటుంబం మొత్తం షాక్‌లో ఉన్నదని, తన తండ్రి అయితే తాను ఏ ఇండియా టీమ్‌కు సెలక్ట్ అయ్యావని ఆసక్తికరంగా అడిగినట్టు తెలిపాడు.

## వెండితెరపై దాదా బయోపిక్..! హీరోగా నేషనల్ అవార్డు విన్నర్



గత కొన్నాళ్లుగా ప్రేక్షకులను అలరిస్తున్న 'బయోపిక్' చిత్రాల బాటలో మరో సినిమా రాబోతున్నది. భారత క్రికెట్ గమనాన్ని, గమ్యాన్ని మార్చిన బెంగాల్ టైగర్ సౌరవ్ గంగూలీ బయోపిక్ త్వరలో పట్టాలెక్కబోతున్నది. అభిమానులంతా 'దాదా', 'కోల్‌కతా ప్రిన్స్' అని పిలుచుకునే గంగూలీ బయోపిక్‌లో దాదా పాత్రను నేషనల్ అవార్డు (విక్కీ డోనర్ చిత్రానికి) విన్నర్, తనదైన వైవిధ్యమైన చిత్రాలతో అలరిస్తున్న అయుష్మాన్ ఖురానా పోషించబోతున్నట్టు సమాచారం. ప్రముఖ దర్శకుడు విక్రమాదిత్య మోత్వాని దర్శకత్వంలో రూపొందబోతున్న ఈ సినిమా.. ఈ ఏడాది చివర్లో విడుదలయ్యే అవకాశాలున్నట్టు బాలీవుడ్ వర్గాల వినికిడి.లవ్ రంజన్, అంకుర్ గార్గ్‌లు నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని.. ప్రస్తుతం ఖురానా, మోత్వానీలు గంగూలీ బయోపిక్ కోసం సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. దాదా మాదిరిగానే లెఫ్ట్ హ్యాండ్ బ్యాటింగ్ ఆడే ఖురానా.. ఇదివరకే గంగూలీ హావ బావాలు, అతడు ఆడే విధానం, తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నాడు. ఇది పూర్తయ్యాక సినిమా సెట్స్‌పై వెళ్లే అవకాశాలున్నాయి. త్వరలోనే ఈ సినిమా షూటింగ్‌ను స్టార్ట్ చేసి ఈ ఏడాది చివర్లో విడుదల చేసేందుకు దర్శక నిర్మాతలు ప్రణాళికలు సిద్ధం చేశారు.క్రీడాకారుల బయోపిక్‌లకు అభిమానుల్లో మంచి క్రేజ్ ఉంది. మహేంద్ర సింగ్ ధోని మొదలు సచిన్ టెండూల్కర్, మహ్మద్ అజారుద్దీన్, కపిల్ దేవ్, మిథాలీ రాజ్ వంటి క్రికెటర్లతో పాటు బాక్సర్ మేరీ కోమ్ బయోపిక్ కూడా మంచి కలెక్షన్లను రాబట్టింది. భారత క్రికెటర్‌గా, కెప్టెన్‌గానే గాక బీసీసీఐ అధ్యక్షుడిగా చేసిన గంగూలీ జీవితంలో కాంట్రవర్సీలకు కొదవలేదు. మరి ఈ బయోపిక్‌లో మోత్వానీ దాదా జీవితాన్ని ఎలా తెరకెక్కిస్తాడోనని అతడి అభిమానులు వేచి చూస్తున్నారు. మోత్వాని గతంలో ఉడాన్ లూటేరా, ఎన్‌హెచ్10, బాంబే వెల్వెట్, ఉడ్తా పంజాబ్ వంటి హిట్‌చిత్రాలు తీశాడు.

## విదర్భ బౌలర్ అరుదైన ఘనత.. తొమ్మిదోవర్లలో 53 డాట్ బాల్స్



దేశవాళీ క్రికెట్‌లో విదర్భ లెఫ్టార్మ్ స్పిన్నర్ ఆదిత్య సర్వతె అరుదైన ఘనత సాధించాడు. గుజరాత్‌లోని వల్లభ్ విద్యానగర్ వేదికగా మణిపూర్‌లో జరిగిన రంజీ మ్యాచ్‌లో సర్వతె తన బౌలింగ్ మాయతో ఆకట్టుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 9 ఓవర్లు వేసిన ఆదిత్య.. ఏకంగా 53 డాట్ బంతులు వేయడం విశేషం. ఆదిత్య బౌలింగ్‌లో ఒక్క బంతికి మాత్రమే మణిపూర్ బ్యాటర్లు పరుగు తీయగలిగారు. రెండు ఇన్నింగ్స్‌లలోనూ ఆదిత్య విజృంభించడంతో ఈ మ్యాచ్ రెండు రోజుల్లోనే ముగిసి విదర్భ ఘన విజయాన్ని అందుకుంది.నిన్న మొదలైన ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన మణిపూర్.. తొలి ఇన్నింగ్స్‌లో 34.3 ఓవర్లలో 75 పరుగులకు ఆలౌట్ అయింది. బికాష్ సింగ్ (13) హయ్యెస్ట్ స్కోరర్. విదర్భ బౌలర్లలో ఆదిత్య 9 ఓవర్లు బౌలింగ్ చేసి 8 మెయిడిన్లు చేసి ఆరు పరుగులు మాత్రమే ఇచ్చి నాలుగు వికెట్లు పడగొట్టాడు. బికాష్ సింగే ఆదిత్య బౌలింగ్‌లో సిక్సర్ కొట్టాడు. ఇక విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 80.3 ఓవర్లలో 230 పరుగులుకు ఆలౌట్ అయింది. బౌలింగ్‌లో రాణించిన ఆదిత్య.. బ్యాటింగ్‌లో కూడా 69 పరుగులు చేశాడు.అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో మణిపూర్.. 32 ఓవర్లలో 65 పరుగులకే కుప్పకూలింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా ఆదిత్య.. 11 ఓవర్లు బౌలింగ్ చేసి ఆరు మెయిడిన్లు చేసి పది పరుగులు మాత్రమే ఇచ్చాడు. ఈ ఇన్నింగ్స్‌లో కూడా అతడు ఐదు వికెట్లు తీశాడు. ఫలితంగా విదర్భ.. 90 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది.

## ఇజ్రాయెల్‌కు మద్దతుగా వ్యాఖ్యలు.. కెప్టెన్‌ను తొలగించిన సౌతాఫ్రికా..




త్వరలో అండర్ – 19 వరల్డ్ కప్‌కు ఆతిథ్యమివ్వనున్న సౌతాఫ్రికా సొంత జట్టు కెప్టెన్‌కు షాకిచ్చింది. సఫారీ అండర్ – 19 సారథి డేవిడ్ టీగర్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించింది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా గతంలో అతడు చేసిన వ్యాఖ్యలే ఇందుకు కారణం. ఈ మేరకు క్రికెట్ సౌతాఫ్రికా (సీఎస్ఎ) ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. టీగర్ వ్యాఖ్యలతో త్వరలో జరుగబోయే అండర్ – 19 ప్రపంచకప్‌లో అశాంతి రేగే అవకాశమున్నదని, ఆందోళనలు, నిరసనలు జరిగే ఛాన్స్ ఉందని సమాచారం అందుకున్న సీఎస్ఎ, భద్రతా కారణాల దృష్ట్యా అతడిని తొలగించింది. ఇదే విషయాన్ని ప్రకటలో కూడా పేర్కొంది.పాలస్తీనాపై గతేడాది అక్టోబర్ నుంచి బాంబులతో విరుచుకుపడుతూ అక్కడ హమాస్ ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ అడుగులు వేస్తున్నది. టీగర్ కూడా ఇజ్రాయెల్ నుంచి సౌతాఫ్రికాకు వలసవచ్చినవాడే. అక్టోబర్‌లో ఓ కార్యక్రమం (రైజింగ్ స్టార్ ఆఫ్ ఎబీఎస్ఎ జ్యూయిష్ అచీవర్) లో పాల్గొన్న 19 ఏండ్ల టీగర్ 'అవును, నేనిప్పుడే రైజింగ్ స్టార్‌నే. కానీ నిజమైన రైజింగ్ స్టార్స్ మన (ఇజ్రాయెల్) సైనికులు. నేను ఈ అవార్డును వారికి అంకితమిస్తున్నాను. వారి వల్లే మనం ప్రశాంతంగా జీవిస్తున్నాం' అని వ్యాఖ్యానించాడు.

## కెరీర్‌లో తొలి ఏటీపీ టైటిల్.. ఆ దేశం తరఫున రెండో ఆటగాడు అతడే

టెన్నిస్‌లో చెక్ రిపబ్లిక్ ఆటగాడు జిరి లెహెక్కా సంచలనం సృష్టించాడు. కెరీర్‌లో తొలి ఏటీపీ ట్రోఫీ కొల్లగొట్టాడు. శనివారం ఆడిలైడ్‌లో జరిగిన ఏటీపీ 250ఫైనల్లో ఇంగ్లండ్‌కు చెందిన జాక్ డ్రాపర్‌పై గెలుపొందాడు. ఆరంభంలో తడబడినా అనంతరం జోరు కొనసాగించిన లెహెక్కా 4–6, 6–4, 6–3తో మ్యాచ్ ముగించాడు. దాంతో, జిరి వెస్లే తర్వాత ఏటీపీ టైటిల్ సాధించిన రెండో చెక్ రిపబ్లిక్ ఆటగాడిగా ఈ యంగ్‌స్టర్ చరిత్ర సృష్టించాడు.



# ఓటీటీలోకి రాబోతున్న నితిన్ 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'..





కెరీర్‌లో ఒడిదుడుకులు చూసిన టాలీవుడ్ హీరో ఎవరంటే టక్కున గుర్తొచ్చే పేరు నితిన్. కెరీర్ ఆరంభంలోనే రెండు బ్లాక్ బస్టర్లు అందుకుని ఆ తర్వాత వరుస పరాజయాలను చవిచూశాడు. ఇక ఆయన కెరీర్‌లో ఎన్ని పరాజయాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ముందుకెళ్లి మళ్లీ విజయాలను అందుకున్నాడు నితిన్. 'ఇష్క్'తో కొత్త ఇన్నింగ్స్ మొదలుపెట్టి వరుస విజయాలతో దూసుకుపోయాడు. అయితే, మళ్లీ కాస్త విజయాలకు బ్రేక్ వచ్చింది. అందుకే.. ఇప్పుడు విజయమే లక్ష్యంగా పూర్తి వినోదభరిత కథాంశాన్ని ఎంచుకొని వక్కంతం వంశీ దర్శకత్వంలో 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' చేశాడు. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. గత ఏడాది డిసెంబరు 8న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా మిగిలింది.ఇదిలావుంటే తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ వేదికగా ఈ సినిమా జనవరి 19 నుంచి స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ విషయాన్ని డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ తన సోషల్ మీడియా ఖాతాలో ప్రకటించింది. ఇక ఈ మూవీని నితిన్ హెూం బ్యానర్ శ్రేష్ఠ్ మూవీస్‌పై సుధాకర్ రెడ్డి నిర్మించారు.

# హను-మాన్ రెస్పాన్స్ చూస్తుంటే గూస్ బంప్స్ వస్తున్నాయి: హీరోయిన్ అమృత



క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్ హీరో మూవీ 'హను-మాన్'. తేజ సజ్జ కథానాయకుడిగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై కె నిరంజన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా చాలా గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులని అద్భుతంగా అలరించి ఘన విజయం సాధించింది. ఈ నేపథ్యంలో చిత్రంలో కథానాయికగా నటించిన అమృత అయ్యర్ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.ట్రైలర్ లో ఒక్క చోట కూడా కనిపించలేదు. కానీ సినిమాలో ఫుల్ లెంత్ రోల్ లో వున్నారు.. ఎలా అనిపించింది ?దర్శకుడు ప్రశాంత్ వర్మ గారు ముందే ఈ విషయాన్ని చెప్పారు. అందుకే దాని గురించి పెద్దగా అలోచించలేదు. హనుమాన్ సినిమా ప్రేక్షకులు నచ్చాలనేదే లక్ష్యంగా పెట్టుకున్నాం. మేము అనుకున్నట్లుగా ప్రేక్షకులు గొప్పగా అస్వాదిస్తున్నారు. ఆదరిస్తున్నారు. ఆడియన్స్ తో కలసి చూస్తున్నపుడు వాళ్ళ రెస్పాన్స్ చూస్తుంటే గూస్ బంప్స్ వచ్చాయి.సినిమా విడుదలకు ముందు ఒత్తిడి ఫీలయ్యారా ?ప్రశాంత్ వర్మ గారు క్రియేటివ్ డైరెక్టర్. ఆయన అద్భుతంగా తీశారనే నమ్మక వుంది. అయితే ఆడియన్స్ ఎలా రిసీవ్ చేసుకుంటారనే ఎక్సయిమెంట్ ఎక్కువైయింది.ఈ సినిమా చూసిన తర్వాత మీకు వచ్చిన కాంప్లీమెంట్స్ గురించి ?సినిమా చుసిన ప్రేక్షకులంతా చాలా గొప్పగా అభినందిస్తున్నారు. చాలా ప్రాధాన్యత వున్న పాత్రని చక్కగా చేశాని చెబుతుంటే చాలా అనందంగా వుంది.తేజ, వరలక్ష్మీ గారితో పని చేయడం ఎలా అనిపించింది ?తేజతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్. తను చాలా మంచి నటుడు. తన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. అలాగే వరలక్ష్మీ గారితో కలసి పని చేయడం కూడా మంచి అనుభూతి. ఆమె నుంచి కూడా కొన్ని మెళకువలు నేర్చుకున్నాను. సెట్ లో అందరినీ పరిశీలిస్తాను. ప్రతి ఒక్కరి నుంచి నేర్చుకోవానికి ఏదో ఒక విషయం వుంటుంది.

# శబరిమలలో ఏసుదాసుకు అరుదైన గౌరవం



తన గాత్రంతో కోట్లాది మంది మనసుల్ని ఆనందపరుస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు హరివరాసనం అవార్డు గ్రహీత, గాయకుడు కె జె ఏసుదాసు. ముఖ్యంగా అయ్యప్ప స్వామిని ఉద్దేశించి ఏసుదాసు చాలా అద్భుతమైన పాటలు ఆలపించారు. తాజాగా ఆయనకు శబరిమలలో అరుదైన గౌరవం దక్కింది. శుక్రవారం(జనవరి 12) ఏసుదాసు పుట్టినరోజు సందర్భంగా శబరిమలలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ట్రావెన్ కోర్ దేవస్థానం ప్రత్యేక పూజల్ని నిర్వహిం చింది. ఉత్తర ఆషాఢం పూజల కోసం ఆలయాన్ని శు క్రవారం ఆలయాన్ని తెరిచారు. ఈ సందర్భంగా అర్చకులు గణపతి హెూమం చేశారు. ఏసుదాసు పుట్టిన రోజు కూడా శుక్రవారమే కావటంతో.. ఆయన పేరుపై అయ్యప్పస్వామికి నెయ్యాబిషేకం, సహస్రనామార్చన, ఇతర పూజలు చేసినట్లుగా ట్రావెన్ కోర్ వెల్లడించింది. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఏసుదాసుకు స్వామి వారి తీర్థప్రసాదాల్ని పంపించనున్నట్లు తెలిపారు.

# ఫిబ్రవరి 23న 'తిరగబడరసామీ'



యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఎ ఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హెూల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ కు అద్భుతమైన స్పందన వచ్చింది.అందరికీ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ చిత్రం విడుదల తేదిని అనౌన్స్ చేశారు మేకర్స్. ఫిబ్రవరి 23న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది. యువతని ఆకట్టుకునే రోమాన్స్ తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్ ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు. హిందీ బిగ్ బాస్ తో యావత్ భారతాన్ని అలరిస్తున్న మనరా చోప్రా ఈ చిత్రంలో ఓ విభిన్న పాత్రతో పాటు ప్రత్యేక గీతంతో అలరించబోతుంది.ఈ చిత్రంలో మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘు బాబు, అంకిత ఠాకూర్, పృధ్వీ, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి యువతని ఉర్రూతలూగించే పాటలు, అద్భుతమైన నేపధ్య సంగీతం అందిస్తున్నారు సంగీత దర్శకుడు జేబీ. ఈ చిత్రానికి జవహర్ రెడ్డి కెమరామెన్ గా పని చేస్తున్నారు. బస్వా పైడిరెడ్డి ఎడిటర్, రవికుమార్ గుర్రం ఆర్ట్ డైరెక్టర్.

# నటుడు వీర భద్రయ్యకు 'మనం సైతం' కాదంబరి కిరణ్ సాయం

ఆయన మానవత్వం గుండె గుండెను తాకుతోంది.. నిస్సాహయకులకు 'మనం సైతం' అంటూ ఆదుకుంటున్నారు. ఆపద వచ్చిన వారి వద్దకి ఆయనే వెళ్లి అండగా నిలబడుతున్నారు. విపత్కర పరిస్థితులు ఎదురవుతే అక్కడ ఆయన ప్రత్యక్షమవుతారు. చేతనైన సాయం కోసం ఎప్పుడైనా, ఎవరికైనా, ఎక్కడైనా.. మనం సైతం! అంటూ సాయం చేస్తున్నారు మనసున్న మారాజు సినీ నటుడు,'మనం సైతం' ఫౌండేషన్ నిర్వహకులు కాదంబరి కిరణ్. తాజాగా సినీ, టీవీ నటుడు డీ. వీరభద్రయ్యకు ఆర్థిక సాయం చేశారు.హైదరాబాద్: సినీ నటుడు,'మనం సైతం' ఫౌండేషన్ నిర్వహకులు కాదంబరి కిరణ్ మరోసారి దాతృత్వం చాటుకున్నారు. ప్రమాదానికి గురై ఆందోళనకరమైన పరిస్థితుల్లో హస్పిటల్‌లో చేరిన సినీ, టీవీ నటుడు డీ. వీరభద్రయ్యకు రూ. 25,000 చెక్కును ఆర్థిక సాయంగా అందించారు. వీరభద్రయ్యకు మెరుగైన వైద్యం, కనీస అవసరాలను తీర్చేలా ఈ సాయం చేశారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డీ. వీరభద్రయ్య కుటుంబానికి అండగా ఉంటానంటూ వారిలో ధైర్యం నింపారు. ఇలా నిరంతరం దాతృత్వం కొనసాగిస్తున్న ఆయన మానవత్వానికి పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.ఎన్నో సంవత్సరాలుగా కాదంబరి కిరణ్ సినీ పరిశ్రమలో పేద కార్మికులకు, అవసరాల్లో ఉన్న పేదలకు సహాయం చేయడానికి 'మనం సైతం' అనే ఫౌండేషన్ స్థాపించారు. పదేళ్లుగా 'మనం సైతం' ఫౌండేషన్ ద్వారా కాదంబరి కిరణ్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.



# అమ్మమ్మను తలచుకొని ఎమోషనల్ అయిన బుట్ట బొమ్మ.. ఓదార్చుతున్న ఫ్యాన్స్




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తన అమ్మమ్మను తలచుకొని ఎమోషనల్ అయ్యింది. పూజా హెగ్డే అమ్మమ్మ రెండేళ్ల క్రితమే మరణించిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయాన్ని నేడు తలచుకుంటూ బుట్ట బొమ్మ ఇన్‌స్టాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. "నిన్ను మిస్ అవుతున్న అజ్జి నీతో గడిపిన ఆ మధుర క్షణాలను ఎప్పటికి మరచిపోలేను" అంటూ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారగా.. ఈ బుట్ట బొమ్మను అభిమానులు ఓదార్చుతున్నారు.ఇక పూజా హెగ్డే సినిమాల విషయానికి వస్తే.. గతేడాది బాలీవుడ్‌లో సల్మాన్ ఖాన్‌తో కలిసి కిసీ కా భాయ్ కిసి కీ జాన్ చిత్రంలో నటించింది. ఈ సినిమా బాక్సాఫీస్ వ?ద్ద డిజాస్టర్‌గా మిగిలింది. ఆ తర్వాత తెలుగులో మహేశ్?తో గుంటూరు కారం సినిమాలో ఛాన్స్ కొట్టేసినప్పటికీ ఆ తర్వాత సినిమా నుంచి తప్పుకుంటున్నట్లు అనౌన్స్ చేసింది. ప్రస్తుతం బుట్టబొమ్మ చేతిలో సినిమాలు ఏమీ లేవు.

# ఆర్జీవీకి షాకిచ్చిన హైదారాబాద్ సిటీ సివిల్ కోర్టు..

రామ్ గోపాల్ వర్మకు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు షాకిచ్చింది. ఆయన తెరకెక్కించిన వ్యూహం సినిమాను ఓటీటీ ప్లాట్ ఫాంలో విడుదల చేయొద్దంటూ కోర్టు మేకర్స్ ను ఆదేశించింది. ఈ సినిమాలో టిడిపి, చంద్రబాబును కించపర్చే విధంగా, అభ్యంతరకర సన్నివేశాలున్నాయని గతేడాది డిసెంబర్‌లో నారా లోకేశ్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సిటీ సివిల్ కోర్టు తీర్పు వెల్లడించింది.




# రాఖీ సావంత్‌కు ముందస్తు బెయిల్ నిరాకరణ



**ముంబై:** రాఖీ సావంత్ చిక్కుల్లో పడింది. ఆమె దరఖాస్తు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటీషన్‌ను కోర్టు తిరస్కరించింది. ముంబైలోని దిందోషి కోర్టు ఆ పిటీషన్‌ను కొట్టిపారేసింది. జనవరి 8వ తేదీన జరిగిన విచారణలో అదనపు సెషన్స్ జడ్జి శ్రీకాంత్ వై భోంసలే ఆదేశాలు ఇచ్చారు. శుక్రవారమే ఆ ఆర్డర్‌కు చెందిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి. తన ప్రైవేటు వీడియోలను రాఖీ సావంత్ లీక్ చేసినట్లు ఆమె మాజీ భర్త అనిల్ దురానీ కోర్టులో కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఐటీ చట్టంలోని సెక్షన్ల ప్రకారం సావంత్‌పై అంబోలీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.


రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
69 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్నీ జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించవల్సిన ఫోన్ నెంబర్ లు
91 90525 22626
91 98485 99616
email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written